## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.18.07.2018.**

# రద్దీగా ఉన్న ప్రాంతాలలో బ్యాగ్‌లు కోయుట మరియు జిప్పులు తీయుట ద్వారా ఎనిమిది నేరాలకు పాల్పడిన ఇద్దరు పాత నేరస్థులు అరెస్ట్

***వారి వద్ద నుండి ఎనిమిది నేరాలో సుమారు రూ.2.46 లక్షల నగదు మరియు రూ.4.77 లక్షల విలువ చేసే 159 గ్రాముల బంగారం స్వాధీనం***

విజయవాడ ఇంచార్జ్ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతీ రాణా ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కదలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.18.07.2018న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ గవర్నర్‌పేట, జైహింద్ కాంప్లెక్స్ వద్ద మరియు ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి వస్త్రలత వద్ద అనుమానాస్పదంగా తచ్చాడుతున్న 40 సంవత్సరాల వయస్సు కలిగిని ఒక మగ వ్యక్తిని మరియు 53 సంవత్సరాల వయస్సు కలిగిన ఒక మహిళను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో వీరిద్దరు వేరు వేరుగా విజయవాడ నగరంలోని ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-3, గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో-2, మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో-2, పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, మొత్తం-8 దొంగతనాలను వీరు రద్దీగా ఉన్న ప్రాంతాలను ఎంచుకుని బ్యాగ్‌లు కోయుట మరియు జిప్పులు తీయుట ద్వారా బ్యాగ్‌లలో నగదు మరియు బంగారం దొంగిలించినట్లు వెల్లడి కావడంతో నిందితులిద్దరిని అరెస్ట్ చేసి, ***వారి వద్ద నుండి ఎనిమిది నేరాలో సుమారు రూ.2.46 లక్షల నగదు మరియు రూ.4.77 లక్షల విలువ చేసే 159 గ్రాముల బంగారం స్వాధీనం*** చేసుకోవడం జరిగింది.

విచారణలో...గతంలో పై నిందితులు ఇద్దరు వివిద ప్రాతాలలో దొంగతనాలకు పాల్పడి అరెస్టు కాబడి జైలుకు వెళ్ళి బెయిల్‌పై బయటకువచ్చి మరలా వీరిద్దరు వారి పాత ప్రవృత్తిని మానక మరలా రద్దీగా ఉన్న ప్రాంతాలలో బ్యాగ్‌లు కోయుట మరియు జిప్పులు తీయుట ద్వారా బ్యాగ్‌లలో నగదు మరియు బంగారం దొంగిలించడం ప్రారంభించారు ఈ క్రమంలో వీరిద్దరు వేరు వేరుగా విజయవాడ నగరంలోని ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-3, గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో-2, మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో-2, పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, మొత్తం-8 దొంగతనాలకు పాల్పడ్డారు.

ఈ క్రమంలో బాధితులు ఆయా పోలీస్‌స్టేషన్ పరిధిలలో ఇచ్చిన ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసులు అనుమానితులు మరియు పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేసి సిసిఎస్ పోలీసు వారికి అందిన సమాచారం మేరకు ది.18.07.2018న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు గవర్నర్‌పేట, జైహింద్ కాంప్లెక్స్ సమీపంలో మరియు ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి వస్త్రలత వద్ద అనుమానాస్పదంగా తచ్చాడుతున్న నిందితులిద్దరిని అరెస్ట్ చేసి, ***వారి వద్ద నుండి ఎనిమిది నేరాలో సుమారు రూ.2.46 లక్షల నగదు మరియు రూ.4.77 లక్షల విలువ చేసే 159 గ్రాముల బంగారం స్వాధీనం***

--xx--